www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 11 జనవరి 2023

సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సంక్రాంతి వరుస పండుగల దృష్ట్యా ప్రయాణీకుల రద్దీని గుర్తించి ఇప్పటికే పలు ప్రత్యేక రైళ్లను ప్రకటించిన దక్షిణ మధ్య రైల్వే తాజాగా మంగళవారం రాత్రి కాకినాడ తిరుపతికి, సికింద్రాబాద్ నుండి కాకినాడకు మూడు ప్రత్యేక రైళ్ళను ప్రకటించింది. ట్రైన్ నెం.07571 సికింద్రాబాద్ నుండి కాకినాడకు 12వ తేదీన బయలుదేరుతుంది. ప్రత్యేక ట్రైన్ నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడు, ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, రాజమండ్రి, అనపర్తి, సామర్లకోట రైల్వే స్టేషన్‌లలో ఆగుతుంది. ఈ నెల 13న ట్రైన్ నెం.07573 కాకినాడ టౌన్ నుండి తిరుపతి వరకూ, 14న ట్రైన్ నెం.07574 తిరుపతి నుండి కాకినాడ టౌన్ వరకూ ప్రత్యేక రైలు నడుస్తుంది. కాకినాడ తిరుపతి మధ్య నడిచే రెండు ప్రత్యేక రైళ్ల సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, ఏలూరు, విజయవాడ, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, గూడురు, రేణిగుంట స్టేషన్లలో ఆగుతుందని దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు సిహెచ్ రాకేష్ వివరించారు.

దయనీయంగా...

ఉద్యోగులు, ఉపాధ్యాయుల పరిస్థితి

- యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్

ప్రజాశక్తి - కాకినాడ

ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు చాలా దయనీయమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నారని యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు అనుబంధం) జిల్లా అధ్యక్షులు డిఎ రత్నరాజు ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగులు ఆర్థికంగాను, మానసికంగానూ చితికిపోవటం జరుగుతుందన్నారు. వైద్యం కోసం, పెళ్లిళ్ల కోసం జిపిఎఫ్ లోన్లు పెట్టుకుంటే ఇప్పటి వరకు అవి రాలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 90వేల మంది ఉద్యోగుల జిపిఎస్ ఖాతాల నుండి రూ.800 కోట్ల గోల్ మాల్ జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం ఒకటి అయితే, ఎవరైనా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే వారిపై కక్షసాధింపు చర్యలుకు ప్రభుత్వం దిగుతోందన్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానం నెరవేర్చక పోగా ఉద్యోగులను బానిసలుగా చూస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సిపిఎస్ రద్దని హామీ ఇచ్చారని కానీ ఇప్పటివరకు ఆ హామీని నిలబెట్టుకో లేదన్నారు. ఇక కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల భవిష్యత్ అంధకారం గా ఉందన్నారు. కావున పెండింగ్ డిఎలను విడుదల చేయాలని తమ యూనియన్ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. జిపిఎస్ లోన్లు, సరెండర్ లీవుల సొమ్ము వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో ఎఫ్ఆర్‌సిని వెంటనే రద్దు చేయాలన్నారు. ఉద్యోగులకు రావలసిన ఆర్థిక బకాయి చెల్లించకపోతే ఉద్యమిస్తామని ప్రభుత్వాని రత్నరాజు హెచ్చరించారు.

తహశీల్దార్ బాలసుబ్రమణ్యానికి వినతిపత్రం అందజేస్తున్న తుని అర్బన్ అంగన్‌వాడీ టీచర్లు

ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలి

ప్రజాశక్తి - కోటనందూరు

అంగన్‌వాడీ సెంటర్లో ప్రభుత్వం విధించిన మెనూ చార్జీలను ప్రభుత్వం పెంచాలని, పెరిగిన నిత్యవసర వస్తువులు ధరలకు అనుగుణంగా ప్రభుత్వం నిధులను విడుదల చేయాలని తుని అర్బన్ అంగన్‌వాడీ టీచర్లు మంగళవారం తుని తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి నిరసన తెలియజేశారు. నిధులను సకాలంలో మంజూరు చేయకపోవడం వల్ల తాము అప్పులు చేసి పిల్లలకు ఆహారాలను సిద్ధం చేస్తున్నామని అన్నారు. అప్పులకు వడ్డీలు చెల్లించలేకపోతున్నామని వ్యక్తం చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తుని తహశీల్దార్ బాలసుబ్రమణ్యానికి అందజేశారు. కార్యక్రమంలో వై ధనలక్ష్మి, వై.సుబ్బలక్ష్మి ఎం.లలిత కుమారి, మహేశ్వరి , మణి ,రాజకుమారి, మహాలక్ష్మి, ఆర్‌డి. కుమారి పాల్గొన్నారు.

పెద్దాపురంలో జీఓ ప్రతులు దహనం చేస్తున్న సిఐటియు నాయకులు

గణపతి నగరం వాటర్ ట్యాంకులు వద్ద జీవో కాపీలు దహనం చేస్తున్న బాలం శ్రీనివాస్ , నాయకులు

కాకినాడ సచివాలయం దగ్గర జీవో కాపీలను దహనం చేస్తున్న సిఐటియు నాయకులు

జీఓ-1 రాజ్యాంగ విరుద్ధం

- రద్దు చేయాలంటూ సిఐటియు ఆందోళన

- 37 వ డివిజన్ సచివాలయం వద్ద జీఓ కాపీలు దహనం

ప్రజాశక్తి - యంత్రాంగం

రోడ్లపై ప్రదర్శనలు, సభలు నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నెం 1 భారత రాజ్యాంగ ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉందని, తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం జిల్లాలో ముఖ్య కేంద్రాల్లో సిఐటియు నాయకులు ఆందోళన నిర్వహించి, సచివాలయాల వద్ద జీఓ ప్రతులను దహనం చేశారు.

కాకినాడ అంబేడ్కర్ విగ్రహం వద్ద సిఐటియు నాయకులుఆందోళన చేపట్టారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ మాట్లాడుతూ 2023 నూతన సంవత్సరంలో ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన జిఓ నెం 1 ప్రజా ఉద్యమాలను అడ్డుకోవడానికే ఉద్దేశించిందని విమర్శించారు. ప్రతి పక్షం లో ఉన్నప్పుడు జగన్ పాదయాత్ర రోడ్ల మీద కాకుండా గాల్లో చేశారా అని ఎద్దేవా చేశారు. చట్టాలు, జీఓలు ప్రజాస్వామ్యంలో అందరికీ సమానంగా ఉంటాయని గుర్తించాలన్నారు. ప్రస్తుత జిఓ నెం 1 ప్రతి పక్షాలు, కార్మిక, ప్రజా సంఘాల గొంతు నొక్కడానికే అని విమర్శించారు. చరిత్రలో నియంతలకు ఏ స్థానం దక్కిందో జగన్ ప్రభుత్వానికి అదే పరిస్థితి త్వరలో వస్తుందన్నారు. జిఓ నెం.1 ఉపసంహరించుకునే వరకు ఉద్యమం సాగుతూనే ఉంటుందన్నారు. అనంతరం కాకినాడ 37 వ డివిజన్ సచివాలయం వద్ద జిఓ నెం 1 ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు మలక వెంకట రమణ, మేడిశెట్టి వెంకటరమణ, పాలిక రాజేంద్ర ప్రసాద్, గుడ్ల సత్యానందం, రాణి, పలివెల వీరబాబు తదితరులు పాల్గొన్నారు. **సామర్లకోట** తహశీల్దార్ కార్యాలయం ఎదుట, గణపతి నగరంలోని వాటర్ ట్యాంకులు వద్ద సిఐ టియు నాయకులు జీవో నెంబర్ 1 కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బాలం శ్రీనివాస్, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పట్టణ, రూరల్ అధ్యక్ష కార్యదర్శులు ఎ.అమరావతి టి.నాగమణి, ఎస్తేరు రాణి, జి.మహాలక్ష్మిలు మాట్లాడుతూ జీఓ నెం.1 లాంటి చట్టాలను ప్రవేశపెట్టిన హిట్లర్, ముసోలిన్ వంటి వారు ఎర్రజెండా ఆగ్రహానికి గురై నశించారని అన్నారు. నేడు జగన్ కూడా అదే పరిస్థితి ఏర్పడుతుం దన్నారు తక్షణం జీవో నెంబర్ ఒకటిని వెనక్కి తీసుకోవాలని లేకుంటే కార్మికులు ప్రజలు కర్షకులతో కలిపి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు. అనంతరం అంగన్‌వాడీ నాయకులు తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. సిఐటియు ఉపాధ్యక్షులు కరణం ప్రసాద్ రావు, నాయకులు ప్రకతి ఈశ్వరరావు, కరణం గోవిందరాజు, సురేష్, అంగన్‌వాడీ కార్యకర్తలు డి.నాగ మణి, ఏ వాని, పుష్పవతి, కనకదుర్గ, సత్యవతి, ఫాతిమా, వనజ, ఎస్ కుమారి, ముసలమ్మ పాల్గొన్నారు. **పెద్దాపురం** సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జీవో కాపీలను దహనం చేశారు. పెద్దాపురం పట్టణం మెయిన్ రోడ్ వినాయకుని గుడి సెంటర్లో, మండల గ్రామాలలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ జీవో కాపీలను దగ్ధం చేశారు. సిఐటియు నాయకులు డి.క్రాంతికుమార్, సిఐటియు మండల అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు, మాగాపు నాగు, వరలక్ష్మి, తులసి, వసంత కుమారి, ఉమామహేశ్వరి,టీ ఎల్ పద్మావతి,కాలే దేవి, రమణమ్మ, వడ్డి సత్యనారాయణ, తైనాల శ్రీను, ఎన్ సూరిబాబు, ఎస్ శ్రీనివాస్,కే అప్పన్న, నరసింహమూర్తి, చల్లా విశ్వనాథం, ప్రజానాట్య మండలి కళాకారులు కేదారి నాగు, డి.కృష్ణ, డి సత్యనారాయణ, దీవెన, సత్య, రేలంగి వెంకట్రావు, పాలాని సత్తిబాబు, తులసి పాల్గొన్నారు. **కరప** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజల గొంతుకు నొక్కేందుకు ప్రవేశపెట్టిన నెంబర్ వన్ జీవో పత్రాలను దహనం చేశారు. కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు కె.సురేష్, కార్యదర్శి పి.వీరవేణి, కె.దుర్గ, కె. పార్వతి బి.రాంప్రసాద్, వై.అనంతలక్ష్మి జి రత్నకుమారి కె.కమల పాల్గొన్నారు. **యు. కొత్తపల్లి** మండల సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో ఆశావర్కర్స్, అంగన్‌వాడీ, బిల్డింగ్ వర్కర్స్‌తో కలిసి తహశీల్దార్ కార్యాలయం వద్ద జీవో నెంబర్ వన్ రద్దు చేయాలని కోరుతూ ధర్నా నిర్వహించి, జీవో ప్రతులను దహనం చేశారు. అనంతరం ఎంఆర్‌ఒకు వినతిపత్రం అందజే శారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల ప్రధాన కార్యదర్శి కె.వి.వి. సత్య నారాయణ, మండల అధ్యక్షులు కె.నాగేశ్వరావు, అంగన్‌వాడీ జిల్లా అధ్యక్షులు డి.పద్మ, ఆశ మండల అధ్యక్షులు ఎంలక్ష్మి, ఎ.వాసు, సిహెచ్.పద్మాకర్‌రావు జి.శ్రీను పాల్గొన్నారు. **పిఠాపురం:** సిఐటియు ఆధ్వర్యంలో పిఠాపుం పట్టణంలోని స్థానిక రామాటాకీస్ సెంటర్‌లో, తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్స్ ఆధ్వర్యంలో, గొల్లప్రోలు మండలంలోని చేబ్రోలులో జీఓ1 ప్రతులను సిఐటియు నాయ కులు దహనం చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కుంచే చిన్న, పిఠాపురం మండల అధ్యక్ష,కార్యదర్శులు జి.వీరాబాబు, కె.విశ్వ నాథం, గొల్లప్రోలు మండల అధ్యక్ష కార్యదర్శులు కె.సత్యవతి, ఒ.నందీశ్వర రావు, అంగన్‌వాడీలు జి విజయశాం, రమణకుమారి, నళిని, వెంకటలక్ష్మి, రాంబాబు, అర్జున్, సత్తిబాబు, సూర్యనారాయణ, రాజేశ్వరి, రవి, కొండ, ఆనంద్ పాల్గొన్నారు. **ఏలేశ్వరం** నియోజకవర్గం ప్రత్తిపాడులో సిఐటియు మండల కార్యదర్శి రొంగల ఈశ్వరరావు ఆధ్వర్యంలో జిఓ1 కాపీలను దహనం చేశారు. కార్యక్ర మంలో సిఐటియు మండల అధ్యక్షుడు సీరం సత్తిబాబు,. కె.లక్ష్మి, టి.సత్యవతి, కె.అచ్చిరాజు, కె.సూర్యవతి ఆధ్వర్యంలో కార్యకర్తలు పాల్గొన్నారు. **గండేపల్లి** సచివాలయం వద్ద ఆశ వర్కర్లు అంగన్‌వాడీ , మిడ్ డే మీల్ వర్కర్లు నిరసన కార్యక్రమం చేపట్టి జిఒనెం1 ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో వై రాజేశ్వరి లలిత గంగారత్నం జి వీరలక్ష్మి శ్యామల పాల్గొన్నారు.

అరుణ పతాకాల ఆవిష్కరణ

- 18 నుంచి సిఐటియు 17 వ అఖిల భారత మహాసభ

- విజయవంతం చేయాలని జిల్లా నాయకుల పిలుపు

తునిలో సిఐటియు జెండాను ఆవిష్కరిస్తున్న బేబీ రాణి ,సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - యంత్రాంగం

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) 17 వ అఖిల భారత మహాసభలు జనవరి 18 నుండి 22 వరకు బెంగుళూరులో జరుగు తున్న నేపథ్యంలో సిఐటియు ఆలిండియా కమిటీ పిలుపు మేరకు మంగళవారం జిల్లాలోని ముఖ్య కేంద్రాల్లో సిఐటియు నాయకులు అరుణ పతాకాలను ఆవిష్కరించారు.

కోటనందూరు : జీవో నెంబర్ వన్ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జి .బి బేబీ రాణి డిమాండ్ చేశారు. తునిలో అంగన్‌వాడీ, ఆశ, మిడ్ డే మీల్ వర్కర్లతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు ఉద్యోగులు సమస్యలు పరిష్కారాల కోసం పరిష్కారం కోసం సభలు సమావేశాలు, నిరసనలు, తెలియజేసే హక్కు రాజ్యాంగం కల్పించిందని. రాజ్యాంగానికి విరుద్ధంగా జీవోలను జారీ చేస్తే సహించేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. సిఐటియు జిల్లా నాయకులు మాట్లాడుతూ సిఐటియు 17వ అఖిల భారత మహాసభను విజయవంతం చేయాలని దీనికి భారీ సంఖ్యలో కార్మి కులు వివిధ ప్రజాసంఘాల నాయకులు అందరూ తరలిరావాలని పిలుపు నిచ్చారు. మిత్రులు సిఐటియు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆశ అంగన్‌వాడీ, మిడ్ డే మీల్ వర్కర్లు పాల్గొన్నారు. **కాకినాడ** సిఐటియు కార్యాలయం వద్ద జిల్లా కార్యదర్శి చంద్రమళ్ళ పద్మ, జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శారద, క్లాప్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎం. శివశంకర్, పోర్ట్ ఏరియాలో సూర్యారావు పతాకాలను ఆవిష్కరించారు. సిఐటియు కార్యాలయం వద్ద నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ మాట్లాడుతూ 1970లో ఏర్పడిన సిఐటియు దేశంలో కార్మిక వర్గాన్ని ఐక్యం చేయడంలో, పాలకుల కార్మిక వ్యతిరేక విధానాలను ఎదిరించడంలో కీలక పాత్ర పోషించిందన్నారు. కరోనా సమయంలో కేంద్ర బిజెపి పాలకులు కార్మికులు, సామాన్యులపై విపరీతంగా భారాలు మోపారని, కార్పొరేట్‌లకు దేశ సంపదను దోచి పెడుతున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో కార్మికులు మరింత సంఘటితంగా ఉద్యమించాలన్నారు. చంద్రమళ్ళ పద్మ, సి. వెంకట్రావు, మలక వెంకట రమణలు మాట్లాడుతూ 4 లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, విశాఖ ఉక్కు సహా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, ఏరంగంలో పనిచేసే కార్మికులకైనా కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలంతా మతసామరస్యం కోసం నిలబడాలని సిఐటియు పిలుపు ఇస్తోందన్నారు. మేడిశెట్టి వెంకట రమణ వందన సమర్పణ చేశారు. కార్యక్ర మంలో సిఐటియు అనుబంధం సంఘాల నాయకులు రామ్ చరణ్, స్వామి, వర్మ, నాగలక్ష్మి, వేణు, శంకర్, వీరబాబు గంగాధర్, శ్రీనివాస్, శేషు, రమేష్, పుష్ప, వాసు, ఏసు పాల్గొన్నారు. **సామర్లకోట** మెహర్ కాంప్లెక్స్ లోని సిఐటియు కార్యాలయం ఎదుటవద్ద సిఐటియు జిల్లా కార్యదర్శి బాలం శ్రీనివాస్,వాటర్ ట్యాంకు వద్ద బిల్డింగ్ వర్కర్స్ మండల అధ్యక్షుడు ప్రకతి ఈశ్వరరావు, మండలంలో మాధవ పట్నంలో సీఐటీయూ నాయకులు కాళ్ల లోవబాబు సిఐటియు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి నరవ సురేష్, హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు విప్పర్తి కొండల రావు, సీఐటీయూ మండల ఉపాధ్యక్షులు కరణం ప్రసాద్‌రావు, నాయకులు టీ. నాగమణి, కరణం గోవింద రాజు, బాలం సత్తిబాబు, మహేష్ పాల్గొన్నారు. **పెద్దాపురం** వరహాలయ్యపేట లోని యాసలపు సూర్యారావు భవనం వద్ద ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు చింతల సత్యనారాయణ జెండాను ఆవిష్కరించారు. చంద్రమాంపల్లి, కట్టమూరు, ఆనూరు గ్రామాల్లో సిఐటియు నాయకులు జండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు, మండల కార్యదర్శి డి క్రాంతి కుమార్, పట్టాభి ఆగ్రో ఫుడ్స్ వర్కర్స్ పెదబాబు, శివ, జాన్, శ్రీను, ప్రసాద్, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఉమామహేశ్వరి, స్నేహ, జె.కుమారి, మిడ్ డే మీల్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు కరక సుబ్బలక్ష్మి, భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి వడ్డి సత్యనారాయణ, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు తైనాల శ్రీను,పెదిరెడ్ల విష్ణు,స్థిరపరపు మరిడియ్య, ప్రజానాట్య మండలి నాయకులు దారపురెడ్డి కష్ణ, రొంగల వీర్రాజు, డి.సత్యనారాయణ, మహా పాతిన రాంబాబు పాల్గొన్నారు. **పిఠాపురం** రామ టాకీస్ సెంటర్, చేబ్రోలు రామాలయం సెంటర్లో ఈ నెల 18 నుంచి 22 తేదీ వరకు బెంగుళూర్ దాకాలో జరిగే సిటియు ఆల్ ఇండియా మహా సభ లను జయప్రదం చేయాలని నాయకులు సిఐటియు జెండాను ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కుంచే చిన్న, పిఠాపురం మండల అధ్యక్ష కార్యదర్శులు జి వీరబాబు, కె.విశ్వనాథం, గొల్లప్రోలు మండల అధ్యక్ష కార్యదర్శులు కె.సత్య వతి, ఒ.నందీశ్వరరావు, అంగన్‌వాడీ వర్కర్స్ జి.విజయశాంతి రమణకుమారి, నళిని, వెంకటలక్ష్మి, ఎం రాంబాబు, అర్జును, సత్తిబాబు, సూర్యనారాయణ, రాజేశ్వరి, రవి, కొండ,ఆనంద్ పాల్గొన్నారు. **కరప** సిఐటియు అఖిల భారత మహాసభ జయప్రదం కావాలని సిఐటియు ఆల్ ఇండియా కమిటీ పిలుపుమేరకు మండలంలోని పతాకాన్ని ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు కె.సురేష్, కార్యదర్శి పి.వీరవేణి, కె.దుర్గ, కె. పార్వతి బి.రాంప్రసాద్, వై.అనంతలక్ష్మి జి రత్నకుమారి కె. కమల పాల్గొన్నారు. **యు. కొత్తపల్లి** సిఐటియు మండల నాయకులు సీఐటీయూ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల ప్రధాన కార్య దర్శి కె.వి.వి.సత్య నారాయణ, సీఐటీయూ మండల అధ్యక్షులు కె.నాగేశ్వరావు, అంగన్‌వాడీ జిల్లా అధ్యక్షులు డి. పద్మ, ఆశ మండల అధ్యక్షులు ఎం లక్ష్మి, ఏ. వాసు, సిహెచ్. పద్మాకర్ రావు జీ. శ్రీను పాల్గొన్నారు. **పెదపూడి** తహసీల్దార్ కార్యాలయం వద్ద సీఐటీయు 17వ అఖిలభాతర మహసభ సందర్భంగా సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు కె.సత్తి రాజు, సీఐటీయు మండల శాఖ అధ్యక్షుడు వానపల్లి జెండా ఆవిష్కరించారు.

కాకినాడలో పతాకావిష్కరణ సభలో మాట్లాడుతున్న రాజ్‌కుమార్

గంజాయితో ఇద్దరి అరెస్టు

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి మండలం బొర్రంపాలెం గ్రామ శివారు జాతీయ రహదారి ప్రక్కన బాబా రాందేవ్ హోటల్ వద్ద 61 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు జగ్గంపేట సిఐ సూర్యఅప్పారావు, గణేష్ కుమార్‌లు తెలిపారు. తమిళ నాడుకు చెందిన శివబాలన్, ముగిలిరాసన్ ఇద్దరు డ్రైవర్లు చెన్నై నుండి రౌతులపూడి వెళ్లి తిరిగి వస్తుండగా బొర్రంపాలెం గ్రామం వద్ద కారు పార్కు చేసి ఉండగా మూడు బస్తాల గంజాయిని, కారును, స్వాధీనం చేసుకున్నారు. 61 కేజీ గంజాయి విలువ రూ.లక్ష 83 వేలు ఉంటుందన్నారు.

రీ సర్వేను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష రీసర్వేకి సంబంధించి రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్లతో తన కార్యాలయంలో ఆర్‌డిఒ బివి రమణ సమావేశం నిర్వహిం చారు. రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో శాశ్వత భూహక్కు పత్రాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావే శంలో కార్యాలయ పరిపాలన అధికారి జి.వరహాలయ్య. రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్లు పాల్గొన్నారు.

రత్నగిరికి బ్యాటరీ కార్ల బహూకరణ

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో యాత్రికుల సౌకర్యార్థం 14 సీట్లు కల రెండు ఎలక్ట్రిక్ కార్లు మంగళవారం ఎస్.బి.ఐ సిజిఎం నరేంద్ర చంద్రఝా దేవస్థానం ఇఒ ఎన్.వి. ఎస్.ఎన్. మూర్తి సమక్షంలో అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌బిఐ జనరల్ మేనేజర్ కృష్ణకాంత్ శర్మ డి.జి.ఎం సురేష్ ప్రభు, తుని ఆర్‌ఎం. సురేష్ బాబు,. దేవస్థానం పీఆర్‌ఓ డివిఎస్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థుల అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలోని స్థానిక అగ్రహారంలో హార్వెస్ట్ ది కాన్సెప్ట్ స్కూల్ ఆధ్వర్యంలో మంగళవారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను, ట్రాఫిక్ నిబంధనలను, తెలుగు, ఆంగ్ల మాధ్యమాలలో కోటగుమ్మ సెంటర్, ఉప్పాడ బస్టాండ్ సెంటర్లో ప్రజలకు విద్యార్థులు వివరించారు. కార్యక్రమంలో స్కూల్ కస్పాండెంట్స్ సత్యానంద రెడ్డి, సత్యమోహన రెడ్డి, ప్రిన్సిపాల్ అనిల్ రవీంద్ర, విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

మార్చి నాటికి ఫేజ్-1 గృహాలు సిద్ధం కావాలి

ప్రజాశక్తి - కాకినాడ

నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా తొలి దశలో ప్రారం భించిన గహాలన్నిటినీ రానున్న మార్చి నెల నాటికి సిద్ధం చేయాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారంకలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కతికా శుక్లా హౌసింగ్, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్, మండల ప్రత్యేక అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో గహ నిర్మాణాల పురోగతిపై అన్ని మండలాల అధికారులు, మున్సిపల్ కమిషనర్లుతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టరు కతికా శుక్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకం కింద చేపట్టిన గృహ నిర్మాణాలు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా పనుల్లో పురోగతి చూపాలన్నారు. తొలి దశలో జిల్లాలో 18,003 గహ నిర్మాణాలు ప్రారంభించారన్నారు. ఇందులో ఇప్పటి వరకు10,300 గహాలు పూర్తి అయ్యాయని ఇంకా మిగిలిన గహాలన్నిటిని మార్చి నెల ఉగాది నాటికి గహప్రవేశాలకు సిద్ధం చేయాలన్నారు.త్వరితగతిన స్టేజ్ కన్వర్షన్ జరిగే చూడాలన్నారు. నిర్మాణానికి అవసరమైన ఇసుక, సిమెంట్ ఇతర మెటీరియల్‌ను అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. స్వయం సహాయక సంఘాలలో ఉన్న మహిళా లబ్ధిదారులకు రుణాల మంజూరు వేగవంతం చేయాలన్నారు. రూఫ్ లెవెల్ దశలో ఉన్న గహాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పూర్తిచేసే విధంగా చూడాలని గృహాలు పూర్తయిన వాటికి తాగునీరు, విద్యుత్ కనెక్షన్లు తక్షణమే అందించాలని కలెక్టరు కృతికా శుక్లా అధికారులకు స్పష్టం చేశారు.

కొమరగిరి లేఅవుట్‌పై సమీక్ష:

కలెక్టరేట్‌లో కాకినాడ అర్బన్ పరిధిలోని నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకం కింద లబ్ధిదారులకు కేటాయించిన కొమరగిరి లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాల పురోగతిపై మంగళవారం కలెక్టర్ కృతికా శుక్లా అధికారులతో చర్చించారు. ఇప్పటికే పూర్తయిన నిర్మాణాలు, ప్రస్తుతం వివిధ దశల్లో ఉన్న ఇళ్లు, ఇంకా గ్రౌండింగ్ కానివాటి వివరాలపై సమీక్షించారు. ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు కాంట్రాక్టర్లతో ఎంఒయు చేసుకున్న నేపథ్యంలో లక్ష్యాలకు అనుగుణంగా కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేసేలా చూడాలని సూచించారు. కొందరు కాంట్రాక్టర్లు ఇప్పటికే లేఅవుట్‌లో సొంతంగా ఇటుకల తయారీ యూనిట్లను ఏర్పాటు చేసుకున్నందున రోజుకు 15 వేల వరకు ఉత్పత్తి జరుగుతోందని మిగిలిన వారు కూడా యూనిట్‌లను ప్రారంభించేలా సహాయసహకారాలు అందించాలన్నారు. అవసరం మేరకు బయట నుంచి సేకరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. స్టేజ్ కన్వర్షన్ త్వరితగతిన జరిగేలా క్షేత్రస్థాయి ఇంజనీరింగ్ అధికారులు కృషిచేయాలన్నారు. ఎఇ, డిఇలు కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేయాలన్నారు.

వీరబాబు మృతి తీరనిలోటు

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక ఐఎంఎస్ఎల్ డిపోలోని పనిచేస్తున్న నారపాటి వీరబాబు (37) మతి కార్మికులకు తీరని లోటని హమాలి వర్కర్ సీనియర్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు విప్పర్తి కొండలరావు సిఐటియు జిల్లా కార్యదర్శి బాలం శ్రీనివాసులు అన్నారు. మంగళవారం స్థానిక డిపోలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వీరబాబు మతికి సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో యూనియన్ కార్యదర్శిగా పనిచేసిన వీరబాబు మతి కార్మికులకు తీరని లోటని అన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వీరబాబు హెల్మెట్ ధరించి ఉంటే ప్రాణాలు నిలిచేవని కేవలం హెల్మెట్ లేకపోవడం వల్లనే తలకు గాయాలయి మతి చెందారని అన్నారు. దూర ప్రాంతాల నుండి ప్రయాణం చేసే ప్రతి ఒక్క కార్మికుడు హెల్మెట్‌ను కచ్చితంగా ధరించాలని కోరారు. కార్యక్రమంలో డిపో ఏఎం రమణబాబు, సూపర్వైజర్ త్రిమూర్తులు, స్థానిక డిపో అధ్యక్ష కార్యదర్శులు నాళం సత్యనారాయణ , వి. అప్పలరాజు డిపోలోని సిబ్బంది పాల్గొన్నారు.

వీరబాబు మృతికి సంతాపం తెలుపుతున్న కార్మికులు

ఉత్సాహంగా ఖోఖో పోటీలు

ప్రజాశక్తి - కాకినాడ

జెఎన్‌టియుకె క్రీడా ప్రాంగణంలో ఈనెల 9వ తేదీ నుండి 12వ తేదీ వరకు అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్శిటీస్ (ఏఐయు) సహకారంతో జెఎన్‌టియుకె ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ ఖో-ఖో టోర్నమెంట్ మంగళవారం విజయవంతంగా కొనసాగింది. మంగళవారం జరిగిన పోటీలలో ధర్వాడ్ యూనివర్శిటీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్, కోయంబత్తూర్ భారతీయార్ యూనివర్శిటీ, గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్శిటీ, మధురైలోని మధురై కామరాజ్ యూనివర్శిటీ, కేరళ రాష్ట్రం కన్నూర్ లోని కన్నూర్ యూనివర్శిటీ, యూనివర్శిటీ ఆఫ్ మైసూర్, కాకినాడ జెఎన్ టియుకె యూనివర్శిటీ, తమిళనాడులోని తిరువళ్లువార్ యూనివర్శిటీ, బెళగావిలోని రాణి చణ్ణమ్మ యూనివర్శిటీ, అనంతపురం శ్రీకష్ణదేవరాయ యూనివర్శిటీ, ధర్వాడ్లోని కర్ణాటక యూనివర్శిటీ, విశాఖపట్నం ఆంధ్రా యూనివర్శిటీ, హైదరాబాద్ ఉస్మానియా యూనివర్శిటీ, కేరళ యూనివర్శిటీ, వరంగల్ కాకతీయ యూనివర్శిటీ, ఏపిజె అబ్దుల్ కలాం టెక్నలాజికల్ యూనివర్శిటీ, సేలంలోని వినాయక మిషన్స్ రీసెర్చ్ ఫౌండేషన్, చెన్నైలోని యూనివర్శిటీ ఆఫ్ మద్రాస్, చెన్నైలోని తమిళనాడు ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్శిటీల జట్టు గెలుపొందినట్లు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ జి. శ్యాము కుమార్ తెలిపారు.

194 మందికి కళ్లజోళ్ల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం పట్టణ పరిధిలో నివసిస్తున్న 194 మంది చేనేత కార్మికులకు ఆప్కో మాజీ డైరెక్టర్ ముప్పన వీర్రాజు మంగళవారం కళ్ళజోళ్లను పంపిణీ చేశారు. పెద్దాపురం మెయిన్ రోడ్ లోని చేనేత కార్మిక సహకార సంఘ భవనంలో ఆప్కో మాజీ డైరెక్టర్, చేనేత సహకార సంఘం చైర్మన్ ముప్పన వీర్రాజు చేతుల మీదుగా ఈ కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు.

కళ్ల జోళ్లు పంపిణీ చేస్తున్న ముప్పన వీర్రాజు

ఈసందర్భంగా చేనేత సహకార సంఘం మేనేజర్ తూతిక చంద్రశేఖర్ మాట్లాడుతూ గత నెల 28 వ తేదీన ముప్పన సోమరాజు వీర్రాజు కళ్యాణమండపంలో ఏలూరుకు చెందిన ఆశ్రమ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో సుమారు 500 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 28 మందిని ఆపరేషన్లకు,194 మందికి కళ్లజోళ్లకు ఎంపిక చేశారన్నారు. ఈ194 మందికి కళ్ళజోళ్ళు ఒక్కొక్కటి రూ.500 చొప్పున ముప్పన వీర్రాజు సోదరుల ఆర్థిక సహాయంతో సమకూర్చారన్నారు. కార్యక్రమంలో గాంధీ చేనేత సహకార సంఘం అధ్యక్షులు తూతిక సత్యనారా యణ, చేనేత నాయకులు గొల్ల అచ్చారావు, చప్పటి సత్యనారాయణ, బీరక వీరభద్ర స్వామి, బాసిన శ్రీనివాస్, గుత్తి సత్యనారాయణ, తారు చంద్రరావు, కుడకా మహేష్, చింత సూర్యప్రకాశరావు,దోర రాజు, చీపూరి సూర్యనారా యణ తదితరులు పాల్గొన్నారు.

.యూనివర్శిటీ అభివృద్ధికి కృషి చేయాలి

- జెఎన్‌టియుహెచ్ మాజీ ఉపకులపతి వెంకట్రామిరెడ్డి

ప్రజాశక్తి - కాకినాడ

జెఎన్‌టియుకె అధికారులు విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేయాలని జెఎన్‌టియుకె మాజీ వీసీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ చైర్మన్ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు ప్రొఫెసర్ వై వెంకటరామిరెడ్డి సూచించారు. మంగళవారం జెఎన్‌టియుకె యూనివర్శిటీని సందర్శించి, ఉపకులపతి

వెంకట్రామిరెడ్డిని సన్మానిస్తున్న వీసీ ప్రసాద్ రాజు

జివిఆర్.ప్రసాదరాజు అధ్యక్షతన డైరెక్టర్లు, అధికారులు, విభాగాధిపతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ జెఎన్ యుకె కాకినాడ యూనివర్శిటీగా ఏర్పాటైన తర్వాత సాంకేతికపరంగా ఎంతో అభివద్ధి చెందిందని, విశ్వవిద్యాలయ అభివద్ధికి కషి చేస్తున్న అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయనను ఉపకులపతి ప్రసాదరాజు, డైరెక్టర్లు, అధికారులు మెమెంటో బహూకరించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఎల్.సుమలత, ఓఎస్‌టి డి.కోటేశ్వరరావు, యుసిఇకె ప్రిన్సిపాల్, సీనియర్ ప్రొఫెసర్లు, విభాగాధి పతులు, అధ్యాపకులు, రిటైర్డ్ ప్రొఫెసర్లు, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన ఎలక్ట్రికల్ అధికారుల క్రికెట్ టోర్నీ

ప్రజాశక్తి -కాకినాడ కార్పొరేషన్

ఎపి ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్ల ఇంటర్ సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ కాకినాడ జిల్లా క్రీడామైదానంలో జరిగాయి. చివరి రోజు రాజమహేంద్రవరం జిల్లా, ఎన్టీఆర్ జిల్లాల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. రాజమహేంద్రవరం జిల్లా మొదటి స్థానం, ఎన్టీఆర్ జిల్లా రెండవ స్థానం, కడప జిల్లా మూడో స్థానం నిలిచాయి. ఫైనల్స్ లో విజయం సాధించిన రాజమహేంద్రవరం జట్టుకు ఎపి ట్రాన్స్కో గ్రిడ్ ఆపరేషన్ డైరెక్టర్ భాస్కర్ బహుమతి అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఇ టీవీఎస్ మూర్తి, ఇఇలు, డిఇ లు పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాలకు ఆన్‌లైన్‌లో శిక్షణ

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో మండల మహిళా సమైఖ్య అధ్యక్షురాలు ఉమాశ్రీ అధ్యక్షతన విజయవాడ సెర్ప్ నుంచి ఆన్లైన్ ద్వారా విజువల్స్‌తో శిక్షణ కార్యక్రమాన్ని ఇన్‌ఛార్జ్ ఎపిఎం ఎం.ధనరాజు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఎపిఎం మాట్లాడుతూ డ్వాక్రాకు చెందిన గ్రామ సంఘాల ప్రతినిధులైన ప్రెసిడెంట్, సెక్రటరీల విధులు, వారు అనుసరించవలసిన బాధ్యతలు, సంఘాల ఆవశ్యకత, వాటికి సేవలు వంటి వాటిపై శిక్షణ నిర్వహించామన్నారు. అలాగే ప్రతి డ్వాక్రా మహిళకు జీవనోపాధి మెరుగుదల కోసం కృషి చేయాలన్నారు అలాగే కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. దీనికి సంబంధించి తగిన సలహాలు, సూచనలు ఆయన సంఘ ప్రతినిధులకు అందజేశారు.కార్యక్రమంలో వైఎస్ఆర్ క్రాంతి పథం సిసిలు సుబ్బారావు, భీమరాజు అకౌంటెంట్ కుమార్, గ్రామ సంఘం ఒబిలు పాల్గొన్నారు. **మండపేట** ద్వారపూడిలో మండలం మహిళా సమైఖ్య భవనంలో గ్రామ సమైఖ్యల ప్రతినిధులకు వారి విధులు, బాధ్యతలపై ఆన్‌లైన్‌లో శిక్షణా కార్యక్రమం జరిగింది. రెండు రోజులపాటు ఈ శిక్షణ కార్యక్రమం జరుగుతుందని ఎటిఎం రవిరాజా అన్నారు. డ్వాక్రాకు చెందిన గ్రామ సంఘాల ప్రతినిధులైన ప్రెసిడెంట్, సెక్రటరీల విధులు, వారు అనుసరించవలసిన బాధ్యతలు, సంఘాల ఆవశ్యకత, వాటికి సేవలు వంటి వాటిపై శిక్షణిచ్చామన్నారు. అలాగే ప్రతి డ్వాక్రా మహిళకు జీవనోపాధి మెరుగుదల కోసం కృషి చేయాలన్నారు. అలాగే కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. దీనికి సంబంధించి తగిన సలహాలు, సూచనలు అందించారు.

చెయ్యేరులో 'పొలంబడి'

ప్రజాశక్తి -కాట్రేనికోన

చెయ్యేరులో మంగళవారం వ్యవ సాయ శాఖ అధికారులు పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ రాజశేఖర్ మాట్లాడుతూ రైతులు, వాతా వరణానికి అనుకులంగా తగిన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించాలన్నారు. ప్రతి వారం పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులకు తగు సూచనలు, సలహాలు ఇస్తామనీ రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రబి పంట సాగుచేసే రైతులు తప్పకుండా ఇ క్రాప్ లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఒలు మనోహర్, కె.ప్రవీణ్, విఎఎ లు శ్యామ్, రాజేష్ రైతులు పాల్గొన్నారు.

దంపతులకు మహిళా పోలీస్ కౌన్సిలింగ్

ప్రజాశక్తి - మామిడికుదురు

పెదపట్నంలో భార్య భర్తల మధ్య గొడవలు, మనస్పర్థలపై మహిళా పోలీసు ఎమ్. ఫాతీమున్నీసా బేగం మంగళవారం అవగాహన కల్పించారు. అవగాహన కల్పించడంతో కలతలు వీడి ఒకరికొకరు సహకరించుకుంటూ కలసి జీవనం కొనసాగిస్తామని భార్యాభర్తలు అన్నారు. మహిళా పోలీస్ మాట్లాడతూ భార్యాభర్తలకు కౌన్సిలింగ్ నిర్వహించడంతో వారు మనస్పర్ధలు వీడారని అన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99189

ఉల్లాసంగా రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు

విజేతలకు అందించే బహుమతి ట్రోఫీలను చూపిస్తున్న ఎంఎంఎల్ సతీష్ కుమార్ ఎఎస్‌పి సత్యనారాయణ

పజాశక్తి - తాళ్లరేవు

పి.మల్లవరంలో వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, ముమ్మిడివరం మార్కెట్ కమిటీ చైర్మన్, కుడుపూడి శివనారాయణ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలను ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్, కాకినాడ జిల్లా ఎఎస్‌పి డి. సత్యనారాయణ ప్రారంభించారు. సంక్రాంతి సందర్భంగా యువకులు అసాంఘిక కార్యకలాపాలకు లోనవ్వకుండా సాంప్రదాయ క్రీడలు, మహిళలకు రంగవల్లులు నిర్వహిస్తున్న శివన్నారాయణను వారు అభినందించారు. రెండు రోజులపాటు నిర్వహించనున్న ఈ క్రీడా పోటీల్లో రాష్ట్రంలోని 10 జిల్లాలకు చెందిన ప్రముఖ జట్లు పోటీ పడుతున్నాయి. ప్రారంభోత్సవం అనంతరం క్రీడా పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి. ఈ సందర్భంగా అతిథులను కుడిపూడి శివన్నా రాయణ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాయుడు సునీత, జడ్‌పి మాజీ చైర్మన్ దున్న జనార్ధనరావు, జడ్‌పిటిసి సభ్యులు దొమ్మేటి సామ్యూల్ సాగర్, కాకినాడ రూరల్ సీ.ఐ. కె శ్రీనివాసరావు, కోరంగి ఎస్.ఐ. పి శ్రీనివాసకుమార్, నాయకులు రాయుడు గంగాధర్, చింతలపాటి శ్రీనివాసరాజు, చిట్టి రాజు, పంపన రామకష్ణ, మట్టపర్తి లోవరాజు, ఎడ్ల కుటుంబరావు, దున్న శ్రీకాంత్ పిల్లి వీరనాగు, దున్న రాంబాబు, విశ్రాంత జెడి సూర్యనారాయణ రాజు, శ్రీకష్ణ, అర్జున్, వాసు కమిటీ సభ్యులు సోను, హరీష్, హరికష్ణ, యాళ్ల శరత్, ఆనాల భాస్కర్ పాల్గొన్నారు.

ఆదిత్యలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో విద్యాసంస్థల విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి మంగళవారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో ఆదిత్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శేషారెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి యొక్క విశిష్టతను విద్యార్థు లకు వివరించారు. ఈ సంక్రాంతి సంబరా లలో గంగి రెద్దులు, బసవన్నలు, కోడి పుంజులు ఉయ్యాల జంపాల అంటూ వనితలు ఊగుతూ ఆటపాటలతో గడిపిన ఆనంద క్షణాలు భోగి మంటలు,బొమ్మల కొలువులు, పతంగులు, రంగ వల్లులు విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో ఆటపాటలతో నత్యాలతో, కోలాటాలతో ఆద్యంతం ఎంతో ఉత్సాహంగా సాగాయి. అనంతరం రంగ వల్లులు డాన్స్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్లు ఎన్.సతీష్‌రెడ్డి నల్లమిల్లి శృతి రెడ్డి, డాక్టర్ సుగుణ రెడ్డి, క్యాంపస్ డైరెక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, కన్స్ట్రక్షన్ డైరెక్టర్ మేడపాటి భాస్కర చంద్రారెడ్డి, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్‌లు, డీన్.జె.డి. వెంకటేష్, గ్రంథాలయ విభాగాధిపతి కె.అశోక్ కుమార్, తెలుగు ప్రొఫెసర్ నీలిమ వివిధ విభాగాల అధిపతులు ఉపాధ్యాయ బందం,విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులతో భోగిమంట వద్ద సంబరాలలో ఆదిత్య శేషారెడ్డి

ప్రగతిలో సంక్రాంతిసంబరాలు

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళా శాలలో సంక్రాంతి సందర్భంగా ప్రగతి స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ పోటీలను నిర్వహించారు. రంగోలీ, గాలి పటాలు. సంప్రదాయ వస్త్రధారణ, ఫ్లాష్మాబ్ ను నిర్వ హిస్తూ, సంక్రాంతి విలువలను తెలిపే విధంగా భోగి మంటలు, హరిదాసు నత్యాలు మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాలలో భాగంగాకళాశాలలో విద్యార్థులకు త్రోబాల్, వాలీబాల్, క్రికెట్, జావెలిన్ త్రో షాట్పుట్, రన్నింగ్ వంటి వివిధ గేమ్స్ నిర్వహించారు. విజేతలకు చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సత్యనారాయణ ఎం.వి. హరనాథబాబు, ఎస్ శంభుప్రసాద్, ఎమ్. సతీష్,జి. నరేష్,వివిధ విభాగాధిపతులు, సీనియర్ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

భోగిమంట వెలిగిస్తున్న విద్యార్థులు, యాజమాన్యం

39 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - పిఠాపురం

శంఖవరం మండలం కత్తిపూడి గ్రామం నుండి పిఠాపురం తరలిస్తున్న సుమారు 39.10 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యంను,వాహనాన్ని విజిలెన్స్ , రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు సీజ్ చేశారు. పి.డి.ఎస్ (రేషన్ బియ్యం) తరలిస్తున్నారని సమాచారంతో స్థానిక బైపాస్ రోడ్డులో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కళ్యాణ మండపం వద్ద అశోక్ లేలాండ్ దోస్త్ వాహనాన్ని అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. పి.డి.ఎస్ బియ్యంను ఎటువంటిబిల్లులు లేకుండా తరలిస్తున్న వాహనం డ్రైవరు బొజ్జ వీర లక్ష్మణ మూర్తిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. డ్రైవర్ కత్తిపూడి గ్రామ పరిసర ప్రాంతాలలో రేషన్ కార్డుదారుల నుండి కిల్లో ఒక్కింటికి రూ.15/- లకు కొనుగోలు చేసి, సదరు పి.డి.ఎస్ బియ్యంను కిల్లో ఒక్కింటికి రూ 16/- ల చొప్పున పిఠాపురం పరిసర ప్రాంతములలో గల కోళ్ళఫారాలలకు విక్రయిస్తున్నారు. సుమారు రూ 5,98,580/- లు విలువ గల 39.10 క్వింటాళ్ళ రేషన్ బియ్యం వాహనాన్ని సివిల్ సప్లయ్స్ అధికారులు సీజ్ చేసి కేసు నమోదు చేశారు.ఈ తనిఖీలలో విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసరెడ్డి, జియాలజిస్ట్ లక్ష్మీ నారాయణ, హెడ్ కానిస్టేబుల్ జీవానందం, కానిస్టేబుల్ లోవకుమార్ రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు పాల్గొన్నారు.

బాలబాలాజీ స్వామిని దర్శించుకున్న అమర్

ప్రజాశక్తి - మామిడికుదురు

బాల బాలాజీ స్వామిని దర్శించుకున్న ఎపి జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరిని శేష వస్త్రాలతో సత్కరించి స్వామివారి చిత్రపటం ప్రసాదములు అందజేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ఎమ్‌కెటి. నాగ వరప్రసాద్ తెలిపారు.

ఎలక్ట్రికల్, రివైడింగ్ వర్కర్ల కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-కాట్రేనికోన

కాట్రేనికోన మార్కెట్ ఏరియాలోని భాగిర్తమ్మ గుడి ఆవరణలో నవ చైతన్య ప్రైవేట్ ఎలక్ట్రికల్ అండ్ రివైన్డింగ్ వర్కర్ల యూనియన్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా సంసాని కోటేశ్వరరావు, ఉపాధ్యక్షునిగా కర్రి శ్రీనివాస వర్మ, కార్యదర్శిగా కాగిత సత్తిబాబు, సంయుక్త కార్యదర్శిగా దొమ్మేటి నాగేశ్వరరావు, కోశాధికారిగా వనచర్ల రవి కుమార్, సలహాదారులుగా పాలెపు సత్యం, పాలెపు సూర్య వెంకట సత్యనారాయణను ఎన్నుకున్నారు. కార్యవర్గాన్ని సభ్యులు అభినందించారు.

ఐ.పోలవరం పంచాయతీ కార్యదర్శి పై ఫిర్యాదు

ప్రజాశక్తి-ఐ.పోలవరం

ఐ.పోలవరం గ్రామ పంచాయతీ కార్యదర్శి బి .గోవిందరావుపై సోమవారం ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ ఎ.లక్ష్మీ రెడ్డికి జిల్లా మాల మహానాడు కార్యదర్శి రేవు శ్రీను ఫిర్యాదుచేశారు. శ్రీను విలేకరులతో మాట్లాడుతూ మండలకేంద్రంలో ఉన్న బిసి, ఎస్‌సి వసతి గృహం వద్ద పారిశధ్యం మెరుగు పరచమని, ఆ ప్రాంతంలో శానిటేషన్, ఫాగింగ్ చేయమని గత ఏడాది అక్టోబర్‌లో స్పందనలో అర్జీ అందజేశామన్నారు. ఆ ఫిర్యాదును బుట్ట దాఖలు చేశారని అన్నారు. ఇటీవల మరణించిన పరమట సుబ్బలక్ష్మి డెత్ సర్టిఫికెట్ కొరకు ఆమె బంధువుల వద్ద నుంచి రూ.10వేలు లంచం డిమాండ్ చేశారని అన్నారు. ఈ విషయాలపై కార్యదర్శి గోవిందరావు వద్దకు వెళ్లి అడుగుతున్న సమయంలో తమ పట్ల అసభ్యకరంగా, అవమానకరంగా ప్రవర్తించారని శ్రీను అన్నారు.

ఆరోపణలు అవాస్తవం

ఈ విషయం పై కార్యదర్శి గోవిందరావు మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ గ్రామం అంతా శానిటేషన్, ఫాగింగ్ సక్రమంగా చేయుస్తున్నామని, శ్రీను పై దురుసుగా ప్రవర్తించడం వంటి ఆరోపణలు అవాస్తవమన్నారు. పరమట సుబ్బలక్ష్మి మరణధ్రువ పత్రం కోసం రూ.10వేలు లంచం అడగడం అవాస్తవమన్నారు. వారి బంధువులకు వాలంటీర్ ద్వారా మరణ ధృవపత్రం అందించారన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-రాజోలు

పొదలాడలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సోంపల్లికి చెందిన నల్లి వీరబ్బాయికి తీవ్ర గాయాలయ్యాయి. కూలి పని నిమిత్తం పొదలాడ వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డు పక్కన ఆగి ఉన్న వీరబ్బాయి ని తాటిపాక మఠంకు చెందిన తిరుమాని సందీప్ బైక్ తో వచ్చి ఢీకొన్నాడు. దీంతో వీరబ్బాయి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అతనిని రాజోలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా ప్రథమ చికిత్స అనంతరం అమలాపురం తరలించారు. ఈ సంఘటన పై ఎస్.ఐ బి.కష్ణమాచారి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

50 పందెం కోళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-రాజోలు

శంకరగుప్తం నుంచి కాకినాడకు పందెం కోళ్లను వ్యాన్ లో తరలిస్తుండగా మంగళవారం తాటిపాక సెంటర్ లో పోలీసులు పట్టుకున్నారు. సుమారు 50 కోడి పుంజులు ఉన్నట్లు అంచనా. సంక్రాంతి నేపథ్యంలో పందెం కోళ్లను తరలించడం తో పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. కోళ్లను తరలిస్తున్న యజమానుల వద్ద వివరాలు సేకరించి, కేసు నమోదు చేసినట్లు రాజోలు ఎస్ఐ బి.కష్ణమాచారి తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE : NARSIPATNAM
O.S.No. 166/2022

Between:
Padala Srinivasa Reddy ...*Plaintiff*
AND
Alluri Satyanarayana Murthy ...*Defendant*

TO: Alluri Satyanarayana Murthy, S/o. (Late) Rajulu, R/o. D.No. 3-111, Near Gokulam Madura Nagar, S.Atchuthapuram, Kakinada, East Godavari Dist.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.08-02-2023 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు** స్వయంగా గాని మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క **ఆక్షేపణలు తెలుపుకోవలెను.** లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వి.ఎన్.వి.వి.శ్రీరామమూర్తి
అడ్వకేట్, కాకినాడ.
కె.ఆర్.వి.సత్యనారాయణ
అడ్వకేట్, నర్సీపట్నం.

మహారాజశ్రీ కాకినాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
S.O.P.No. 19/2022

బిట్వీన్:
1) శివకోటి విజయప్రసాద్
2) శివకోటి ఆరాధ్య ...పిటీషనర్లు
మరియు
1) బొల్లం రాజేష్ బాబు
2) పోస్టుమాస్టారు, హెడ్ పోస్టాఫీసు, కాకినాడ. ...రెస్పాండెంట్లు

పై నెంబరు పిటీషనులో మొదటి పిటీషనరు భార్య అయిన బొల్లం సత్యసాయిలక్ష్మి గారు చనిపోయినందున సదరు బొల్లం సత్యసాయిలక్ష్మి గారి పేరున ఉన్న పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ నెం. AP-398945-C5 కి సంబంధించిన సొమ్మును 1వ పిటీషనరుకి 2వ రెస్పాండెంటు గారు రిలీజు చేయు నిమిత్తం సక్సెషన్ సర్టిఫికెట్ 1వ పిటీషనరు అయిన శివకోటి విజయప్రసాద్ గారి పేరున ఇప్పించమని కోరుచూ పై పిటీషను దాఖలు చేసి ఉన్నారు. సదరు పిటీషనులో ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న ఎడల **ది.25-01-2023వ తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కాని, ప్లీడరు గారి ద్వారా కాని హాజరయ్యి మీ యొక్క అభ్యంతరములు, ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను.** లేని ఎడల పిటీషను మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

గింజాల చక్రవర్తి
న్యాయవాది, రమణయ్యపేట, కాకినాడ. సెల్: 99595 42007

In The Court Of The 3rd Additional District Judge Kakinada (MACT)
M.V.O.P.No. 16/2019

Between:
Gorrela bhulaxmi and others ...*Petitioners*
AND
Sk.Valli and Others ...*Respondents*

TO:
R-5: Nanisetti Satyavathi, W/o. Bhadram, House Wife, D.No. 8-36, Rajula Toorangi, Beside Panchayathi, Kakinada.
R-6: Madagala Venkata Lakshmi, W/o. Srinu, House Wife, Annamaghati Jagannaickpur, Kakinada.

పై నెంబరు పిటీషనులో 5వ మరియు 6వ రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక తప్పించుకు తిరుగుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.08-02-2023 తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై శ్రీకోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరు అయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను.** లేని ఎడల పై పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడును.

//BY COURT ORDER//
A.V.CH.S.S.MURTHY
A.SATYAVATHI, Advocates,
Kakinada. Cell: 98483 38335

న్యాయం కోసం మహిళ ఆందోళన

ప్రజాశక్తి - కాజులూరు

. కాజులూరు గ్రామానికి చెందిన అన్నసూరి లోవలక్ష్మికి కె.గంగవరం మండలం శివల గ్రామానికి చెందిన అనసూరి సాయిబాబుతో 11 ఏళ్లక్రితం వివాహం జరిగింది. ఇప్పుడు మరో మహిళతో అక్రమ సంబంధం ఏర్పరు చుకుని తనను హింసిస్తూ హత్య చేయడానికి ప్రయత్నించారన్నారు. వారి నుండి కాజులూరు తల్లిదండ్రులు వద్దకు చేరానన్నారు. దీనిపై గొల్లపాలెం పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో కాకినాడ జిల్లా ఎస్‌పి కార్యాలయంలో ఫిర్యాదు చేయగా అక్కడ వారు గొల్లపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారన్నారు.. తనకు న్యాయం చేయకపోతే గొల్లపాలెం పోలీస్ స్టేషన్ ఎదుటే ఆత్మహత్యకు పాల్పడతానని ఆమె తెలిపింది. ఈ విషయం సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో కేసు నమోదు చేశారు. దీనిపై గొల్లపాలెం ఎస్ఐ తులసి రామ్‌ను వివరణ కోరగా భార్యాభర్తలకు సంబంధించిన విషయమని దీనిపై రెండుసార్లు వారికి కౌన్సిలింగ్ ఇచ్చామని వారు వినకపోవడంతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పేకాట ఆడుతున్న ఏడుగురు అరెస్టు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

వేట్లపాలెంలో పేకాటశిబిరంపై మంగవారం సాయంత్రం దాడి చేసి ఏడుగురుని అరెస్టు చేసి, వారి నుంచి రూ.58,400 నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్టు సామర్లకోట సీఐ కె.దుర్గాప్రసాద్ తెలిపారు.

పాస్‌పోర్టు పోయినది

మద్దుకూరి మార్త అను నాకు విశాఖపట్నం పాస్‌పోర్టు కార్యాలయం వారు **L4028048** గల పాస్‌పోర్టు మంజూరు చేసారు. 18-08-2022వ తేదీన విశాఖపట్నం వెళ్ళేందుకు కడియం మండలం మురమండ గ్రామం నుండి కడియం ఆర్.టి.సి. బస్ స్టాండ్‌కు చేరుకొని, అనంతరం రాజమహేంద్రవరం ఆర్.టి.సి. కాంప్లెక్స్‌కు బయలుదేరియున్నాను. ప్రయాణంలో నాయొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు పోగొట్టుకున్నాను. నా పాస్‌పోర్టు ఎవరికైనా దొరికినచో ఈక్రింది చిరునామాకు అందచేయగలరని, సమాచారం ఇవ్వగలరని కోరుచున్నాను.

మద్దుకూరి మార్త
భర్త: మద్దుకూరి వెంకటేష్, డోర్ నెం. 6-226
మురమండ గ్రామం, కడియం మండలం
తూ॥గో॥జిల్లా - 533126
సెల్: 97039 11207

ప్రకటన
మహారాజశ్రీ తణుకు 1st అడిషనలు జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో
O.S. No. 549/2021

వాది: సరిపల్లి బుజ్జిబాబు
ప్రతివాది: మాముదూకి సందీప్, S/o. లేటు విజయకుమార్, 30 సం॥లు, ప్రైవేట్ ఎంప్లాయి, డోర్ నెం. 2-36-12, ILTD జంక్షన్, ఆల్‌కట్ గార్డెన్, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా.

పై నెంబరు దావా నందు ప్రతివాది అయిన మీరు వాదికి ఇవ్వవలసిన దావా ప్రాంశరీ నోటు బాకీ రికవరీ నిమిత్తం దాఖలు చేసిన పై నెంబరు దావా నందు కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము మీకు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ అమలు జరగని కారణముగా Substitute of Service ద్వారా అమలు నిమిత్తము ది. **23-01-2023 సం॥రం తేదీనకు వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//By Order//
నీలం హరీష్‌నాయుడు
వాది తరుపు న్యాయవాది
తణుకు
30-12-22
తణుకు

నోటీసు
మహారాజశ్రీ నిడదవోలు అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 259/2015 in **O.S. 127/2014**

Between:
బయ్యే సర్వేశ్వరరావు -పిటీషనర్/ప్లెయింటిఫ్
మరియు
గూడపాటి కిష్టయ్య మరియు వగైరా -రెస్పాండెంట్స్/డిఫెండెంట్స్
R-4: వారా గంగమ్మ, తండ్రి: (లేటు) మీరయ్య, వాడపల్లి, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా
R-5: కటికదల వెంకయమ్మ, తండ్రి: (లేటు) మీరయ్య, వాడపల్లి, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా
R-6: గూడపాటి మంగ, తండ్రి: (లేటు) మీరయ్య, వాడపల్లి, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా
R-8: బయ్యే గంగరాజు, తండ్రి: (లేటు) ప్రభుదాసు, కాటకోటేశ్వరం, నిడదవోలు మండలం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు దావాలో రెస్పాండెంట్స్/ డిఫెండెంట్లు అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు రిజిష్టర్డు పోస్టులోను మరియు శ్రీ కోర్టు వారి ద్వారానూ పంపిచియున్నప్పటికి వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకముగా నిలువరించుచున్నారు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం **ది. 19-01-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి సమక్షమున స్వయంగా మీరు హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల పరోక్షమున తీర్మానించబడును.

స్థలం: నిడదవోలు **సిహెచ్.విజయకుమార్**
తేది:10-01-23 అడ్వకేట్, నిడదవోలు

నోటీసు
మహారాజశ్రీ నిడదవోలు అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 514/2015 in **O.S. 127/2014**

Between:
బయ్యే సర్వేశ్వరరావు -పిటీషనర్/ప్లెయింటిఫ్
మరియు
గూడపాటి కిష్టయ్య మరియు వగైరా -రెస్పాండెంట్స్/డిఫెండెంట్స్
R-4: వారా గంగమ్మ, తండ్రి: (లేటు) మీరయ్య, వాడపల్లి, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా
R-5: కటికదల వెంకయమ్మ, తండ్రి: (లేటు) మీరయ్య, వాడపల్లి, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా
R-6: గూడపాటి మంగ, తండ్రి: (లేటు) మీరయ్య, వాడపల్లి, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా
R-8: బయ్యే గంగరాజు, తండ్రి: (లేటు) ప్రభుదాసు, కాటకోటేశ్వరం, నిడదవోలు మండలం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు దావాలో రెస్పాండెంట్స్/ డిఫెండెంట్లు అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు రిజిష్టర్డు పోస్టులోను మరియు శ్రీ కోర్టు వారి ద్వారానూ పంపిచియున్నప్పటికి వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకముగా నిలువరించుచున్నారు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం **ది. 19-01-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి సమక్షమున స్వయంగా మీరు హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: *19-01-2023*
స్థలం: నిడదవోలు **సిహెచ్.విజయకుమార్**
తేది:10-01-23 అడ్వకేట్, నిడదవోలు

పోలీస్ స్టేషన్‌లో ఎస్‌పి తనిఖీలు

ప్రజాశక్తి - అన్నవరం(తొండంగి)

తొండంగ్ మండలంలోని ఒంటిమామిడి పోలీస్ స్టేషన్‌ను మంగళవారం ఎస్‌పి రవీంద్రనాథ్ బాబు ఆకస్మిక తనిఖీచేసి రికార్డులను పరిశీలించారు పోలీస్ స్టేషన్ కి విచ్చేసిన ఫిర్యాదుదా రులతో మర్యాదగా మాట్లాడాలని, స్టేషన్ రిసెప్షన్ వద్ద మహిళా పోలీస్ ను ఉంచాలని, కంప్లైంట్ ఇచ్చిన ఫిర్యాదు దారునికి రసీదు ఇవ్వాలని పోలీస్ స్టేషన్ పరిధిలోఉన్న హైవే పై గస్తీ పెంచాలని, సాంకేతిక పరి జ్ఞానాన్ని ఉపయోగించలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలన్నిటిని సిబ్బందికి దత్తత ఇచ్చి ఆ గ్రామాల్లో జరుగుతున్నటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, శాంతిభద్ర విషయాలు ఎప్పటికప్పుడు సేకరిస్తూ స్థానిక ఎస్‌హెచ్‌ఒకు తెలియజేస్తూ ఉండాలని సిబ్బందికి ఆదేశించారు. ఆయన వెంట డిఎస్‌పిలు ఉన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్ట్, విజయనగరంలో
O.S.373/2019 మరియు I.A.310/2020

పిట్టా భాస్కర్ ....వాది/పిటిషనర్
యెదిరి
పిట్టా శ్రీనివాసరావు మరియు యితరులు.
......ప్రతివాదులు/రెస్పాండెంట్స్

To
D7. పుష్పల శ్యామల @ శార్వాణి, తండ్రి పిట్టా ప్రసాదరావు, వయస్సు సుమారు 22 సంవత్సరములు, # 5-5-72, కాలేరు విలేజ్, సుబ్బారావు పేట, రాజమండ్రి రూరల్

పై నంబరు గల దావాలోని వాదులు మీపైని మరియు యితరులపై, పైన పేర్కొన్న కోర్టులో పంపకపు దావాను OS.373/2019, తదుపరి అందు షెడ్యూల్ సవరము చేయమని IA.310/2020 పిటిషన్‌ను వేయగా, వాటియందు మీకు ఎన్ని పర్యాయములు కోర్టు నుండి సమనులు పంపినప్పటికినీ మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక పోవడంవలన, శ్రీ కోర్టువారు ఈ పత్రికా ముఖముగా మీకు సమనులు పంపుటకై ఆదేశించి, మీ హాజరుకై సదరు దావాను మరియు పిటిషన్‌ను **తే. 24.01.2023దీ** నాటికి వాయిదా వేసియున్నారు. కావున సదరు **తే.24.01.2023 దీన, ఉదయం గం.10-30** లకు మీరు స్వయముగా గాని, లేక మీ వకీలుద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ వాదనను వినిపించుకొనవలెను. లేనియెడల లభ్యమగు రికార్డుల మూలముగా మీ పరోక్షములో తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఆదేశములతో ప్రచురించడమైనది).

కె. కృష్ణమూర్తి,
వాది పిటిషనర్ తరపు న్యాయవాది,
కూరెళ్ళ వారి వీధి, కొత్తపేట
విజయనగరం - 535002.

IN THE COURT OF THE V JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 1691 of 2020

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager&Authorized Officer, **...Plaintiff**
And
Sri.Anasoori Raju, **...Defendant**

To
Sri.Anasoori Raju, S/o.A.Appa Rao, Aged about 43 years, Occ:Service, R/o.79-13-5, Official Colony, Syamala Nagar, Rajamandry, ANDHRAPRADESH-533101.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of **Rs.1,75,831-76**ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on **17-01-2023.**

In case of your failure to attend before the Court on **17-01-2023 at 10-30 A.M.** either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)

T.Bhagya Raju
Counsel for the Plaintiff& Advocates,
Flat No.402, Nirmal Ratna Aprts,Opp: R.S.Brothers,Chandanagar, Gangaram Village, HYDERABAD-50.

కోర్టు ప్రకటన
మహారాజశ్రీ అమలాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A.43/2021, E.P.34/2021 In O.S.473/1975

Between:
Upadrasta Venkata Satya Subrahmanyam, S/o Lakshmi Narasimham,Hindu, Aged 66 years, retired employee, Rajamahendravaram, E.G.Dt, Rajamahendravaram DMC. ...*Petitioner/DHr*
AND
3. Smt. Susarla Swarna Latha,W/o Lakshmi Narasimha Sarma,Hindu, age 62 years, House wife, 4th floor, Sai Datta Apartments, Kakaguda, Karkana, Secunderabad City Civil Court.
4. Susarla Deepak Kumar, S/o Lakshmi Narasimha Sarma, Hindu, age 39 years, 4th floor, Sai Datta Apartments, Kakaguda Karkana Secunderabad City Civil Court.
5. Susarla Taraka Rama Sarma, S/o Sri Ramachandra Murty, Hindu, age 57 years, 4th floor, Sai Datta Apartments, Kakaguda Karkana Secunderabad City Civil Court .
6. Susarla Lakshmi Narayana, S/o Sri Ramachandra Murty, Hindu, age 52 years, Assistant General Manager, Havel Electricals, Vijayawada, Krishna district, Vijayawada DMC.
8. Smt. Ayyagari Kameswari, W/o Chiranjeevi Rao, Hindu, age 64 years, House wife, P Gannavaram, P.Gannavaram Mandal, E.G.Dt, Kothapeta DMC.
10. Smt. Mukkamala Rajyalakshmi, W/o Subrahmanyam, Hindu, age 57 years, House wife, Near Kondalamma Cheruvu, Near Flyover, Vidyuth Colony, Tadepalligudem, W.G.Dt, Tadepalligudem DMC
11. Smt Godavarthi Bhadravathi alias Padmavathi, W/o Late Venkateswarulu, Hindu, age 55 years, House wife, 4th floor Sai Datta Apartments kakaguda Karkana Secunderabad City Civil court.
...*Respondents /JDrs*

పై నంబర్ పిటిషన్‌లో చనిపోయిన 1వ రెస్పాండెంట్ సుసర్ల శ్రీరామచంద్రమూర్తి గారికి మిమ్మల్ని వారసులుగా చేర్పించమని దాఖలు చేసిన పిటిషన్‌లో నోటీసులు పేపర్ ప్రకటన ద్వారా అమలుకు **19-01-2023 వాయిదా అయి ఉన్నది.** కనుక పై 3, 4, 5, 6, 8, 10, 11 రెస్పాండెంట్‌లు వాయిదాకు **ఉదయం 10:30 లగాయతు** పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడర్ ద్వారా గాని హాజరు అయ్యి ఆక్షేపణలు తెలియపరచవలెను లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

కూచి రాజేశ్వరశాస్త్రి
అమలాపురం అడ్వకేట్ ఫర్ పిటిషనర్
10-01-2023 సెల్: 9573518029